WOMEN'S FORUM

NARAYANA ENGINEERING COLLEGE::GUDUR

AUTONOMOUS

Date:28.08.2021

## REPORT ON "NATIONAL WOMENS EQUALITY DAY 2021"

### ACTIVITY: PUBLIC SPEAKING COMPETETION

Women's Forum of Narayana Engineering College Gudur has organized a **"Public Speaking Competition"** on the occasion of **"National Womens Equality Day 2021"** on **26th August, 2021.**The Moto of conducting this competition is to express their views regarding women issues, to enhance their speaking skills and to face the audience/public without fear. The speaking competition is held in four modes, they are

1. Ceremonial speaking
2. Demonstrative speaking
3. Informative speaking
4. Persuasive speaking

In this competition 47 students were registered from various departments and 12 members have participated.

A panel of judges have judged the participants and adjudged winners on the basis of their performance. Prizes and participant certificates were distributed to the winners and participants.






NARAYANA
GUDUR
WOMEN'S FORUM



## జాతీయ మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ రవిప్రసాద్

**గూడూరు(రూరల్), ఆగస్టు 26(ప్రభ న్యూస్) :** పట్టణ సమీపంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కళాశాల విద్యార్థినులకు పబ్లిక్ స్పీకింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ వి.రవిప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళా సమానత్వ దినోత్సవం జరుపుకునే ఆవశ్యకతను వివరించారు. మహిళలు వివిధ రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే తమను తాము నిరూపించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. తమ కళాశాలలో ఉమెన్స్ ఫోరమ్, జెండర్ ఛాంపియన్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయినులు,విద్యార్థినులకు ఉపయోగపడే, ప్రోత్సాహకంగా ఉండే అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తద్వారా విద్యార్థినులలో పోటీ తత్వాన్ని పెంపొందించి,వారు సమాజంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొని తమ సమర్థతను పెంచుకొనే వీలుంటుందన్నారు.వైస్ ప్రిన్సిపాల్ విశ్వక్సేనా రెడ్డి మాట్లాడుతూ మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు పబ్లిక్ స్పీకింగ్ మీద పోటీలను నిర్వహిం చడం జరిగిందని దాని ద్వారా విద్యార్థినులకు బహిరంగంగా మాట్లాడగలిగే సామర్థం పెరుగుతుందని, తద్వారా రాబోయే రోజుల్లో వారు మంచి ఉద్యోగాలు పొంది, ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆకాంక్షించారు.అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్స్ ఫోరమ్ ఇన్‌చార్జ్ వి. స్వర్ణ, అన్ని విభాగాల ఉమెన్స్ ఫోరమ్ సభ్యులు ఎల్. గంగాదేవి, మంజూష, సరిత, హరిత, నూర్జహాన్, ప్రథమ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 27 August 2021
https://epaper.prabhanews.com/c/62728962

## మహిళా సాధికారతకు కృషి

**ప్రజాశక్తి -గూడూరు**




పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించారు. కళాశాల విద్యార్థినులకు "పబ్లిక్ స్పీకింగ్ కాంపిటీషన్" నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ వి రవిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.. వైస్ ప్రిన్సిపాల్ విశ్వక్సేనా రెడ్డి మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల ఉమెన్స్ ఫోరమ్ ఇంచార్జి శ్రీమతి వి. స్వర్ణ, మరియు అన్ని విభాగాల ఉమెన్స్ ఫోరమ్ సభ్యులు ఎల్. గంగాదేవి, మంజూష, సరిత, హరిత, నూర్జహాన్ పాల్గొన్నారు.